5. 22-05-2020:విజయవాడ నాస్తిక కేంద్రానికి చెందిన గొప్ప నాయకుడు డాక్టర్ విజయం గారిని కోల్పోయాం.
6. 04-07-2020: మా. వి. వే. కేంద్ర ఉపాధ్యక్షుడైన విక్రమ్ గారిని కరోనా కబళించినది
7. 07-09-2020: మన ప్రియతమ నాయకుడు నాస్తిక వెంకన్న ను కరోన వైరస బలితీసుకొంది.
8. 03-10-2020:మా. వి. వే నాయకుడు నాస్తిక వెంకన్న జీవన సహచరి సుధారాణి కరోనా వైరస్ వల్ల మరణించింది
9. 21-03-2021: మా. వి. వే. మిత్రుడు, స్వేచ్ఛాలోచనకు అభిమాన పాఠకుడు అయిన, 'ఖాకీబతుకులు' అనే నవలతో ప్రఖ్యాతి పొందిన రచయిత అయిన మోహన్ రావు ( స్పార్ట కస్) మరణించారు.
10. 02-05-2021: నాస్తిక భావాలకోసం గుంటూర్ జిల్లాలో కృషి చేసి,పేదల డాక్టర్ గా పేరు పొందిన శంకర రావు,కరోన వైరస్ సోకి తిరుపతిలో మరణించారు
11. 12-05-2021: మంచిర్యాల జిల్లా లో మా. వి. వే భావాల వ్యాప్తి కోసం కృషి చేసిన దేవాజీ కరోనా కారణంగా మృతి చెందాడు.
12. 12-05-2021 : నాస్తిక భావాల వ్యాప్తి కోసం, తెలంగాణలో బాణామతి నిర్మూలనకోసం పనిచేసిన విశాఖపట్నం మిత్రుడు ఎస్. డి. సూర్యారావు కరోనా వైరస్ కి గురై మరణించాడు,
13. 14-05-2021: మా. వి. వే. మిత్రుడు, ఫిరా నాయకుడు అయిన రాజా సురేష్ (ఒడిషా) కరోనా వైరస్ బారిన పడి మరణించారు
14. 24-05-2021:మా. వి. వే. తో సన్నిహితం గా ఉంటూ హ్యూమనిస్ట్ స్కూల్ వెబినార్ లకు సాయపడుతూ, ప్రజా కళల వ్యాప్తి కోసం కృషి చేసిన ప్రొఫెసర్ కె. పి. సుబ్బారావు అనారోగ్యంతో మృతి చెందాడు
15. 21-05-2021:మా. వి. వే. విశాఖ జిల్లా సభ్యుడు ఎస్. మోహన్ రావు అనారోగ్యంతో మరణించాడు
16. 09-06-2021: మా. వి. వే. సభ్యుడు, మెజీషియన్ అయిన పగిడిపల్లి సురేందర్,కరోనా వైరస్ కు గురై పెద్దపల్లి లో మరణించాడు
17. 10-06-2021: మా. వి. వే. విశాఖ జిల్లా సభ్యుడు ఎస్ శేషగిరావు కరోనా బారిన పడి మరణించాడు
18. 20-06-2021 : నాస్తిక భావాల వ్యాప్తి కోసం విజయనగరం జిల్లాలోకృషి చేసిన మా. వి. వే. మిత్రుడు కన్నాజీ మాస్టారు గుండెపోటుతో మరణించారు
19. 23-11-2021: స్వేచ్ఛా లోచన కు అభిమానిగా, మా. వి. వే. భావజాలానికి మద్దతు దారునిగా ఉన్న కడప జిల్లా వాసి గోపవరం సుబ్బా రెడ్డి వృద్ధాప్యంతో మరణించారు
20. 23-01-2022 : మా. వి. వే. కి సన్నిహితుడు , చిత్రకారుడు, రచయిత అయిన నెల్సన్ రష్దీ అనారోగ్యంతో మరణించారు
21. 13-03-2022: మా. వి. వే. విశాఖ జిల్లా సభ్యుడు బి. కనక రాజు గుండెపోటుతో మరణించారు.

## హ్యూమనిస్ట్ స్కూల్

15-05-2020 న మల్లాది సుబ్బమ్మ గారి 6 వ వర్ధంతి సందర్భంగా మానవ వికాస వేదిక వెబినార్ సమావేశాలను ప్రారంభించింది. మొదట్లో గూగుల్ మీట్ ద్వారాఆన్లైన్ సమావేశాలుజరిగినా, తరువాత, వెబ్ఎక్స్ ద్వారా నేటివరకూ జరుగుతూ ఉన్నాయి . అనేక అంశాలపై , వివిధ రంగాల నిపుణులు అందించిన సమాచారం ఇపుడు యు ట్యూబ్ లో ఉంది. Humanist School అని టైప్ చేస్తే 220 వీడియోలు వస్తాయి. అందరూ subscribeచేసి ఆ వీడియోలు చూసి,షేర్ చేసి మానవవాద భావజాలాన్ని విస్తృతం చేయాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమాలకు సమన్వయ కర్తగా ఉన్న ఏ. వి. మూర్తి గారికి, వారికి వీలు కానపుడు సమన్వయ కర్తలుగా ఉంటున్న అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## స్వేచ్ఛాలోచన పత్రిక

మన ఆశయాల ప్రచారానికి అక్షర వేదిక గా ఉన్న 'స్వేచ్ఛాలోచన' పత్రిక కరోనా సమయంలో కూడా వ్యవధి లేకుండా వచ్చింది. ప్రముఖ దినపత్రికలు కూడాఆగి పోయాయి. ఒక మంచి పత్రిక గా మేధావులు కూడా మెచ్చుతున్న మన పత్రికను ఆర్థికంగా ఆదుకొని నిల